
## సెప్టెంబరు నెల భావపరిచయ పోటీ

**బహుమానం రూ. 25-00**




ఈ కార్టూనుకు హాస్యయుత వ్యాఖ్య (Caption) కావాలి.


*గమనిక :* వ్యాఖ్యలు పోస్టుకార్డుపై వ్రాసి ఆగష్టు 25వ తేదీలోగా పంపాలి.

## ఆగష్టు నెల భావపరిచయ పోటీ

రు. 25-00 బహుమతి పొందిన వ్యాఖ్య

"అబ్బాయి ఆతిథ్యం
అతిథులకు చోద్యం"

—బసవ రవికుమార్
విజయనగరం




డియర్ ఫ్రెండ్ నిరంజన్—

నీకో గుడ్ న్యూస్. ఇన్నేళ్ల తర్వాత నీకో శుభవార్తను రాయగలుగుతున్నాను. ఈ విషయం నీకు ఎంతో సంతోషాన్ని, ఆనందాన్ని కలిగిస్తుందని నాకు తెలుసు. ఇన్ని రోజులు నా కలలు ఇప్పటికి నిజమైనయి. నేను ఎంతో కష్టపడి ఎన్నో ప్రయాసలను ఎదుర్కొని చదివిన చదువుకు సంపాదించిన విజ్ఞానానికి ఈరోజు ఓ సార్థకత యేర్పడింది. ఇంతకీ అసలు సంగతి రాయకుండా నిన్ను సస్పెన్స్‌లో వుంచుతున్నాను కదా!

సరే. అసలు వార్త రాస్తాను. అదే ఉద్యోగం పురుష లక్షణం కదా! ఇప్పటికి నేనూ ఓ ఉద్యోగ పురుషుడినయ్యాను. నాకు ఉద్యోగం వచ్చింది. మామూలు ఉద్యోగం కాదు. ఓ పెద్ద కంపెనీలో ఓ పెద్ద ఉద్యోగం వచ్చింది. నా జీతం రెండువేలు. ఇల్లు, స్కూటరు, టెలిఫోన్ అన్ని సౌకర్యాలు ఇప్పుడు నాకు లభిస్తున్నాయి. ఇంతటి ఉన్నత

మైన స్థితిని నేను ఏరోజు నైనా వూహించ గలిగానా?

నీకు అసూయగా వున్నది కదూ? అవును తప్పకుండా వుంటుంది. ఎందుకంటే నువ్వు ఓ సాధారణమైన ఉద్యోగాన్ని డబ్బుతో సంపాదించుకున్నావు. కాని నేను ఎప్పటికైనా నా చదువు_తెలివితేటలతోనే మంచి ఉద్యోగాన్ని సంపాదించుకుంటానని నీతో చెప్పానుగుర్తుందా? ఇప్పటికి నేను నా మాట నిలబెట్టుకో గలిగాను. నాకు గాల్లో తేలిపోతున్నట్టుగా వుంది. నాకు మంచి స్నేహితుడివైన నీకూ_డా ఈ వార్త గొప్ప అనందాన్ని కలిగించగలదనే నీకు ఈ ఉత్తరం రాస్తున్నాను. ఇక వుంటాను తిరుగు జవాబు రాస్తావు కదా! _ నీ మిత్రుడు-

ప్రకాశం.

ఆ ఉత్తరాన్ని కవర్లో పెట్టి అంటించిన తర్వాత అతను వూరుకోలేదు. మళ్ళీ ఓ తెల్లకాయితం తీసుకుని మరో మనిషికి ఉత్తరం రాయటం మొదలు పెట్టాడు.

శ్రీమతి సుజాతా_

నిన్నిలా శ్రీమతి అంటూ సంబోధించటం నాకు గొప్ప ఆశ్చర్యంగా వుంది. అవును నీకు ఇప్పుడు ఒకప్పటిలా డియర్ సుజాత అని ఉత్తరాలు రాయకూడదు కదా. నువ్వు ఇప్పుడు మరో మనిషి అర్ధాంగివి. సరే గతాన్ని తవ్వటానికి నేను నీకే ఉత్తరం రాయటంలేదు. నువ్వు అమితంగా ఆశ్చర్యపడే ఓ వార్తను ఇందులో రాస్తున్నాను.

నాకు ఉద్యోగం వచ్చింది. నా జీతం రెండువేలు. ఇల్లు_టెలిఫోన్-స్కూటరు అన్నీ మా కంపెనీవాళ్ళే ఇస్తున్నారు. ఇన్నాళ్ళకు నా చదువుకు, తెలివితేటలకు గుర్తింపు కలిగింది.


అసలు నువ్వు నా చురుకుదనం, చదువు, తెలవిని చూసేకదూ నాతో ప్రేమలో పడ్డావు. కాని నీ అంచనా తలక్రిందులయ్యింది. నువ్వు వూహించినట్టుగా నా తెలివితేటలు నాకు చదువు పూర్తియిన వెంటనే ఓ ఉద్యోగాన్ని సంపాడించిపెట్టలేదు. ఇక నాఉద్యోగం రాదని అనుకుని మన ప్రేమకథను గాలికి వదిలి ఓ ఉద్యోగిని పెళ్ళిచేసుకుని వెళ్ళిపోయావు కదా! ఇప్పుదేమయ్యింది నీ భర్తకంటే ఎంతో గొప్ప ఎత్తుకు ఎదిగిపోయాను. ఇప్పుడు నీకు ఈ ఉత్తరాన్ని రాయటం నాకెంతో గర్వాన్ని కలిగిస్తోంది_మరి వుండనా-బై-ప్రకాశం.

అతను ఆ వుత్తరాన్ని కూడా కవర్లో వుంచి అంటించి ఎడ్రసు రాశాడు.

ఒక్క_సారి ఆ రెండు ఉత్తరాలు మీద ఎడ్రసులను చూశాడు. చాలా సేపటివరకూ వాటినే చూస్తూ ఏదో ఆలోచిస్తూ వుండిపోయాడు. తర్వాత అతనికి మరి కొంతమంది మిత్రులు గుర్తుకువచ్చారు.








వారందరితోపాటు ప్రకాశానికి లెక్చరర్ రంగారావు కూడా గుర్తుకువచ్చాడు. అప్పుడు అతను తనకు నెలకు రెండు వేల జీతం వచ్చే పెద్ద ఉద్యోగం వచ్చినట్టుగా ఆయన కూ_డా ఓ ఉత్తరం రాశాడు ఎందుకంటే అయన ప్రకాశాన్ని ఎప్పుడూ "నువ్వు గొప్పపొజిషన్‌కు వెళ్ళిపోతావు" అనేవాడు.

ఆ రోజునే ఆ ఉత్తరాలను మరి కొంతమంది మిత్రులకు రాసిన ఉత్తరాలతో పాటు పోస్టుచేశాడు.

సరిగ్గా ఆరు రోజుల తర్వాత_

ఓరోజు ప్రకాశానికి మూడుకంటే ఎక్కు_వ ఉత్తరాలు వచ్చాయి. అతను మొదలుగా ఓ ఉత్తరం మడత విప్పాడు. అందులో ఇలా వుంది!

డియర్ ప్రకాశం_

నీ ఉత్తరం నాకెంతో సంతోషాన్ని కలిగించింది, ఇప్పుడు నిజంగా నాకెంతో బాధగా వుంది. నేను నిజంగానే నిన్ను ప్రేమించాను. నువ్వే కావాలని కోరుకున్నాను, కాని నువ్వు పేదవాడివనీ, నీకు ఉద్యోగం లేదని, నిన్ను నమ్ముకుంటే నేను జీవితాంతం కష్టాలనే ఎదుర్కో_వలసి వస్తుందనీ మా ఇంట్లో నన్ను ఎంతగానో భయపెట్టారు. అందుకే నేను మరో మనిషిని పెళ్ళిచేసుకోడానికి అంగీకరించాను. ఏమయినా ప్రకాశం నేను గొప్ప పొరపాటు చేశాను. ఇప్పుడు చింతించి ప్రయోజనం ఎమిటి? పోనీ నువ్వయినా ఈ రోజు గొప్పస్థితిలోకి వెళ్ళగలిగావు. నాకు అదే తృప్తి. నీ చదువు_తెలివితేటలు - వృధాకాలేదు. నీకు నా అభినందనలు - ఇక ముగిస్తాను.

ఆ ఉత్తరాన్ని సుజాత రాసింది

అతని పెదవుల మీద చిరునవ్వు నాట్యంచేస్తుండగా అతను మరో ఉత్తరాన్ని విప్పాడు అందులో_

మైడియర్ ఫ్రెండ్ ప్రకాశం-

కంగ్రాచ్యులేషన్స్. నిజంగానే నాకు అసూయగావుంది. ఇప్పటికి నీ ఆశయం నెరవేరింది. నువ్వుపడిన కష్టానికి ప్రతి

ఫలం దక్కింది. నీకు పెద్ద ఉద్యోగం వచ్చిందనే వార్త నిజంగా నాకు గొప్ప ఆనందాన్నే కలిగించింది. ఈ వార్తను ఇక్కడ ముఖ్యమైన స్నేహితులందరికీ చెప్పాను. వాళ్లంతా నీకు తమ అభినందనలు తెలియజేయమని చెప్పారు-తరచు ఉత్తరాలు రాస్తూండు-నీ స్నేహితుడు-నిరంజన్.

మూడో ఉత్తరాన్ని లెక్చరర్ రంగారావు రాశాడు.

ప్రియమైన ప్రకాశం – నీ ఉత్తరం నాకెంతో సంతోషాన్ని కలిగించింది. అయితే నా మాట ఇప్పటికి నిజమయ్యిందన్నమాట. చదువులో నీ చురుకుదనం చూసి నువ్వు భవిష్యత్తులో ఇలాంటి పెద్ద ఉద్యోగస్తుడివి అవుతావని అప్పుడే వూహించగలిగాను. నీకు ఇక మంచి భవిష్యత్తుంది. జీవితంలో నువ్వింకా ఉన్నతస్థితికి చేరుకోవాలని కోరుకునే-మీ రంగారావు.

తర్వాత మిగిలిన మిత్రుల దగ్గర్నించి వచ్చిన ఉత్తరాలను కూడా చదివాడు ప్రకాశం. వాళ్లుకూడా అతనికి అంత పెద్ద ఉద్యోగం వచ్చినందుకు సంతోషాన్ని, అసూయను వ్యక్తంచేస్తూ రాశారు.

ఆ ఉత్తరాలన్నింటినీ చదివిన ప్రకాశం చీకటి గుహలావున్న ఆ చిన్న గది మధ్యన నిలబడి "ఫూల్స్ .... ఇడియట్స్.... అంతా వట్టి వెధవలు" అని పెద్దగా నవ్వాడు.

యూనివర్సిటీ గోల్డుమెడల్ సంపాదించిన పోస్టుగ్రాడ్యుయేటుకి-డబ్బుతో ఉద్యోగం కొనలేని ఓ పేదవాడికి-ఎలాంటి సిఫార్సులు లేనివాడికి – ఈ దేశంలో నెలకు రెండు వేలు జీతంతో స్కూటరు, ఇల్లు, టెలిఫోన్ సౌకర్యాలు వున్న ఉద్యోగం వచ్చిందనిరాస్తే కనీసం ఒక్కడికికూడా ఇది అసంభవం అనే ఆలోచన రాలేదంటే అంతా వెధవలే అనుకుని పడిపడి నవ్వుకున్నాడు ప్రకాశం.

తర్వాత కొన్ని నిముషాల తర్వాత ఆ గదిలో ఓ మూలగావున్న వాల్ పోస్టర్లను, గమ్ బకెట్‌ను తీసుకుని గదికి తాళంపెట్టి బయల్దేరేడు. గోడలకు పోస్టర్లు అంటించటమే ఆ యూనివర్సిటీ గోల్డ్‌మెడలిస్టు ప్రస్తుత ఉద్యోగం.



# వ్యాపార రహస్యం

—చంద్రశేఖర ఆజాద్

సుబ్బారావు క్రొత్తగా వ్యాపారం ఆరంభించేడు.

షాపంతా ఆధునికంగా అలంకరించేడు. షాపులోని షోకేసులు కొంచెం ఖర్చు ఎక్కువయినా బాగా అందంగా తయారయ్యేయ్. వాటిలోకి సరుకులు చేరగానే మరింత అందంగా కనపడసాగాయ్. మంచిరోజు చూసి ప్రారంభోత్సవం ఘనంగానే చేయించేశాడు. ఆ సమయంలో విచ్చేసిన ఆహూతులందరికీ స్వీటూ హాటుల్తో పాటు కూల్ డ్రింక్స్ కూడా సేవింపచేశాడు. కొట్టు మంచి సెంటర్‌లో కాకున్నా ఓ మోస్తరు సెంటర్‌లోనే ఉంది.

సుబ్బారావు కొట్టుపేరుతో ఓ స్టాంప్ తయారు చేయించాడు. ఇంక్‌పాడ్